CONCOR invites Online tender in two packet bid system from established, experienced & reliable manufacturers or/and from their authorized dealer for the **Supply of Transmission Part No. H4024315 TE-32 Full Flow, Model No. 15.7 TE-32418-81/15.7TE32418-90** at Container Corporation of India Ltd, ICD/Tughlakabad, New Delhi-110020, only through e-tendering mode. The bid document can only be downloaded after paying Rs. 1000/-* through online from the website (**www.tenderwizard.com/CCIL**).

Bid Reference	**Tender No. कॉन/टीकेडी/तक/खरीद/Transmission/2022/67471**
Tendered Quantity	4 Nos. **Estimated Cost :** ₹ 1,36,67,019/-
Delivery Schedule	Within 120 days from the date of PO
Earnest Money	Rs. 2,73,340/-* through e-payment (NEFT/RTGS)
Tender Processing Fee (Non-refundable)	Rs.4,720/- inclusive of all taxes and duties through online payment gateway
Period of Tender Sale (On Line)	From 12.05.2023 from 15:00 Hrs. to 01.06.2023 upto 16:00 Hrs.
Date & Time of submission of Bid	On or before 01.06.2023 up to 17:00 Hrs.
Date & Time of Opening of Bid	02.06.2023 at 15:30 Hrs.
Place of Opening and Communication Address	Group General Manager/Technical/AREA-1, CONCOR, NSIC, MDBP Building, 2nd Floor, Okhla Industrial Estate, New Delhi-110020

*Exemption for MSE. CONCOR reserves the right to reject any or all the tenders without assigning any reasons thereof. For complete details logon to **www.tenderwizard.com/CCIL**. **ED/Area-1**

ANDHRA CEMENTS LIMITED

(A Subsidiary of SAGAR CEMENTS LIMITED)
CIN: L26942AP1936PLC002379
Registered Office: Durga Cement Works, Sri Durgapuram, Dachepalli – 522414, Palnadu Dist, (AP)
Telephone: +91-8649-257440 Fax.: +91-8649-257428
e-mail id: investorcell@andhracements.com Website: www.andhracements.com

NOTICE

Service of Documents through Electronic mode

Notice is hereby given that pursuant to the provisions of the Companies Act, 2013 read with rules made thereunder and the SEBI (Listing obligations and Disclosure Requirements) Regulations, 2015, Companies are permitted to serve various notices/documents to its members through electronic modes.

Further, in view of present circumstances caused due to COVID-19, the Ministry of Corporate Affairs (MCA) vide its circular no. 14/2020 dated 08.04.2020, 17/2020 dated 13.04.2020, 20/20 dated 05.05.2020, 28/2020 dated 17.08.2020, 02/2021 dated 13.01.2021, 19/2021 dated 08.12.2021, 21/2021 dated 14.12.2021, 02/2022 dated 05.05.2022 and 10/2022 dated 28.12.2022 has allowed the companies to conduct their Annual General Meetings (AGM) through Video-conferencing ("VC") or Other Audio Visual Means ("OAVM") during the calendar year 2023 and send financial statements (including Board's Report, Auditor's Report or other documents required to be attached therewith) and notices of General Meetings to the members only through e-mails registered with the company or with the depository participant / depository. Further SEBI vide circular No. SEBI/HO/CFD/CMD/1/CIR/P/2020/79 dated 12th May, 2020, SEBI/HO/CFD/CMD2/CIR/P/2021/11 dated 15th January, 2021 and SEBI/HO/CFD/CMD2/CIR/P/2022/62 dated 13th May, 2022 has also relaxed the requirement of furnishing hard copy of Annual Reports to the Members.

The Company shall accordingly be sending all notices and documents like General Meeting Notices (including AGM), Financial Statements, Directors' Report, Auditors Report, Postal Ballot papers and other communications as may be applicable to the members through electronic mode at the designated email addresses as furnished by them in the manner prescribed under the Companies Act, 2013, SEBI (Listing obligations and Disclosure Requirements) Regulations, 2015, and the relevant rules and circulars applicable in this regard.

The 84th Annual General Meeting of the company will be held on Monday, the 5th June, 2023 at 3.00 p.m. through Video Conference ("VC") / Other Audio Visual Means ("OAVM"). Members may note that the Notice and the Annual Report for 2022-2023 will be available on the website of the Company at www.andhracements.com.

In view of the above, Members are requested to register their e-mail addresses, Mobile No(s) or if any changes therein, and the PAN number in the following manner:

Members with physical holding: A signed request letter mentioning your folio no. and the email id/Mobile No/PAN (Self attested copy) that is to be registered (scanned copy of the signed request letter) may be sent to the company's e-mail id **investorcell@andhracements.com** and / or to the company's registrar and transfer agents, M/s. CIL Securities Limited email id **rta@cilsecurities.com.**

Members with Demat Holding: Register/Update through respective Depository Participants (DPs) (Any such updation effected by the DPs will automatically reflect in the company subsequent Records).

For and on behalf of Andhra Cements Limited

Sd/-
G. Tirupati Rao
Company Secretary
Membership No.F2818

Place: Hyderabad
Date: 11th May, 2023

OrchidPharma
— A Dhanuka Group Company —

ORCHID PHARMA LIMITED

CIN : L24222TN1992PLC022994
Regd. Office: 'Orchid Towers' #313, Valluvar Kottam High Road, Nungambakkam, Chennai - 600034, Tamil Nadu, India
Ph. +91 - 44 - 2821 1000 / 2823 0000, Fax: +91 - 44 - 2821 1002
Email id: corporate@orchidpharma.com, Website: www.orchidpharma.com

STATEMENT OF AUDITED STANDALONE AND CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND YEAR ENDED MARCH 31, 2023

(Rs.in Lakhs)

S. No	Particulars	Standalone					Consolidated				
		Quarter ended Mar 31, 2023 (Audited)	Quarter ended Dec 31, 2022 (Unaudited)	Quarter ended Mar 31, 2022 (Audited)	Year ended Mar 31, 2023 (Audited)	Year ended Mar 31, 2022 (Audited)	Quarter ended Mar 31, 2023 (Audited)	Quarter ended Dec 31, 2022 (Unaudited)	Quarter ended Mar 31, 2022 (Audited)	Year ended Mar 31, 2023 (Audited)	Year ended Mar 31, 2022 (Audited)
1	Total Income from Operations	21,162.95	16,869.13	18,198.10	68,532.89	56,597.73	21,162.95	16,869.13	17,987.92	68,532.89	56,856.03
2	Net Profit/ (Loss) for the period (before tax and exceptional items)	2,672.03	672.84	13.86	1,603.65	(5,277.04)	2,672.04	672.84	(356.60)	1,603.65	(5,689.87)
3	Net Profit/ (Loss) for the period before tax (after exceptional items)	6,593.07	672.84	13.86	5,524.69	(5,277.04)	6,593.08	672.84	(356.60)	5,524.69	(5,689.87)
4	Net Profit/ (Loss) for the period after tax (after exceptional items)	6,487.26	672.84	(178.11)	5,418.88	(480.72)	5,915.57	672.84	(548.57)	4,847.18	157.15
5	Other comprehensive income (net of tax)	91.91	(36.59)	94.41	(17.88)	142.30	91.91	(36.59)	94.41	(17.88)	142.30
6	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	6,579.17	636.25	(83.70)	5,401.00	(338.42)	6,005.88	722.10	(564.23)	4,613.95	(52.82)
7	Equity Share Capital (face value of Rs.10 per share)	4,081.64	4,081.64	4,081.64	4,081.64	4,081.64	4,081.64	4,081.64	4,081.64	4,081.64	4,081.64
8	Reserves (excluding Revaluation Reserve)	NA	NA	NA	69,114.62	63,713.62	NA	NA	NA	64,783.26	60,656.35
9	Earnings Per Share (of Rs.10/- each) (for continuing and discontinued operations)										
	a. Basic	15.89	1.65	(0.44)	13.28	(1.18)	14.49	1.86	(1.61)	11.35	(0.48)
	b. Diluted	15.89	1.65	(0.44)	13.28	(1.18)	14.49	1.86	(1.61)	11.35	(0.48)

Notes:

1 The Audited Standalone and Consolidated financial results for the quarter and financial year ended March 31, 2023 were reviewed and recommended by the audit committee and subsequently approved by the Board of Directors at its meeting held on May 10, 2023. The Statutory Auditors have conducted an audit of the above Standalone and Consolidated financial result and have issued the Audit Report with modified opinion in respect of Audited Consolidated financial results and un-modified opinion on the Audited Standalone financial results for the financial year ended March 31, 2023.

2 The above is an extract of the detailed format of the quarterly and annual Audited Consolidated and Standalone financial results for the quarter and year ended March 31, 2023 filed with the stock exchanges under Regulation 33 of the SEBI (Listing and Obligations Disclosure Requirements) Regulations, 2015. The full format of the Audited Consolidated and Standalone Financial Results for the quarter and year ended March 31, 2023 are available on the website of the BSE Limited i.e.

For and on behalf of Board of Directors of Orchid Pharma Limited
Sd/-
Manish Dhanuka
Managing Director
DIN:00238798

Place : Gurugram
Date : May 10, 2023

MANAPPURAM HOME FINANCE LTD.

Regd. Office: 5th Floor,IV/470A (Old) W/638 (New), Manappuram House, Valapad, Thrissur - 680567.
CIN : U65923KL2010PLC039179

Statement of Audited Financial Results for the quarter and year ended March 31 2023

[Regulation 52(8), read with Regulation 52(4) of the SEBI (Listing Obligations and Disclosure Requirement) Regulations, 2015]

(Amount Rs.in Lakhs)

S. No	Particulars	Quarter ended		Year Ended	
		31-MAR-23 (Audited)	31-MAR-22 (Audited)	31-MAR-23 (Audited)	31-Mar-22 (Audited)
1	Total Income from Operations	4,896.67	3,810.64	16,574.14	12,260.72
2	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items#)	877.65	130.61	2,591.70	990.87
3	"Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items#)"	877.65	130.61	2,591.70	990.87
4	"Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items#)"	737.59	45.59	1,946.87	721.11
5	"Total Comprehensive Income for the period [Comprising Profit/ (Loss) for the period (after tax) and Other Comprehensive Income(after tax)]"	750.50	57.97	1,947.28	727.90
6	Paid-up Equity Share Capital (Face Value of Rs. 10/- per share)	20,000.00	20,000.00	20,000.00	20,000.00
7	Reserves (excluding Revaluation Reserves)	3,644.59	1,697.32	3,644.59	1,697.32
8	Securities Premium Account	-	-		-
9	Net Worth	23,644.59	21,697.32	23,644.59	21,697.32
10	Paid up Debt Capital/Outstanding Debt				
11	Outstanding Redeemable Preference Shares	-	-		-
12	Debt Equity Ratio	4.00	2.87	4.00	2.87
13	Earnings per Share (Face Value of Rs. 10 each)(For continuing and discontinuing operations)				
	- Basic	0.38	0.08	0.97	0.36
	- Diluted	0.38	0.08	0.97	0.36
14	Capital Redemption Reserve	-	-		-
15	Debenture Redemption Reserve	-	-		-
16	Debt Service Coverage Ratio	-	-		-
17	Interest Service Coverage Ratio	-	-		-

 # - Exceptional and/or Extraordinary items adjusted in the Statement of Profit and Loss in accordance with Ind AS Rules / AS Rules, whichever is applicable.

Notes:

"a) The above is an extract of the detailed format of quarterly financial results filed with the Stock Exchanges under Regulation 52 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of quarterly financial results are available on the websites of the Stock Exchange(s) (www.bseindia.com) and the listed entity (www.manappuramhomefin.com)."

b) For the items referred the Regulation 52 (4) of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015, the pertinent disclosures have been made to the Stock Exchange(s) (BSE Lmited) and can be accessed on the URL (www.bseindia.com).

For and on behalf of the Board of Directors
V.P.Nandakumar
Chairman
(DIN No: 00044512)

Place : Valapad, Thrissur
Date : 10.05.2023

పొత్తులు గ్యారెంటీ

(మూడవ పేజీ తరువాయి)

పవన్ కళ్యాణ్ తేల్చిచెప్పారు. వచ్చే ఎన్నికల్లో తాను సీఎం అభ్యర్థిని కానని పరోక్షంగా వెల్లడించారు. సీఎం కుర్చీని గట్టిగా అడిగి తీసుకోగల బలం ప్రస్తుతానికి జనసేనకు లేదన్నారు. వైసీపీ నుంచి ఏపీని విముక్తం చేయడమే తమ ప్రధాన అజెండా అని ఈ దిశగా కలిసివచ్చే పార్టీలతోనే తమ పొత్తు ఉంటుందని వివరించారు.

నాతో నడిచేవాళ్లంతా నా వాళ్లే

తనకు లెఫ్ట్ పార్టీలు, రైట్ పార్టీలు అనే తేడా లేదని, అందరినీ కలుపుకుని వెళ్లాలనేది తన మనస్తత్వం అని పవన్ స్పష్టం చేశారు. అయితే కమ్యూనిస్టు పార్టీలతో బీజేపీ కలవదని, బీజేపీతో కమ్యూనిస్టు పార్టీలు కలవవని, వారి మధ్య సైద్ధాంతిక వైరుధ్యం ఉందని పవన్ అభిప్రాయపడ్డారు. అందుకే తమది కూటమిలా ఉంటుందే తప్ప, ఇందులో అన్ని పార్టీలు ఉండకపోవచ్చని వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఓటు చీలనివ్వనని చెప్పాను. ఈ దిశగానే తమ పొత్తులు ఉంటాయన్నారు. కొన్ని పార్టీలు దశాబ్దాలుగా రాజకీయంగా మనుగడ సాగిస్తున్నాయని, అలాంటి పార్టీలపై తమకు గౌరవం ఉందన్నారు. కానీ ఎన్నికల్లో ప్రభావం చూపగలిగే ప్రధాన పార్టీలతోనే మా పొత్తు ఉంటుందన్నారు. అన్ని పార్టీలు కలిసొస్తే మంచిదే. పొత్తులపై తాను ఒక్కడ్నే నిర్ణయం తీసుకోలేనని, భాగస్వామి బీజేపీ కూడా ఉంది కాబట్టి, వారు కూడా ఆ స్థాయిలో పొత్తుల గురించి ఆలోచించాలన్నారు. గతంలో టీఆర్ఎస్ పార్టీ కూడా పొత్తులతోనే బలపడిందన్న విషయం మరువరాదని, ప్రతి పార్టీకి సొంత ఓటు బ్యాంకు ఉంటుందని స్పష్టం చేశారు. మన కష్టానికి పదవులే కలసి రావాలని, జూన్ నుంచి క్షేత్రస్థాయిలో రాష్ట్ర పర్యటన ఉంటుందన్నారు. గత ఎన్నికల సమయంలో 137 స్థానాల్లో పోటీ చేశామని, ఆ సమయంలో గనుక మేం 30-40 స్థానాల్లో గెలిచి ఉంటే ఇవాళ సీఎం అభ్యర్థిగా బరిలో దిగే వీలుండేదన్నారు. జనసేన ఒంటరిగా పోటీ చేయగలదన్న నమ్మకం ఉండేదన్నారు. కర్ణాటకలో కుమారస్వామి లాగా చక్రం తిప్పాలంటే చేతిలో 30-40 స్థానాలు ఉండాలన్నారు. 2019 లో మాకు 7-18 శాతం ఓట్లు వచ్చాయని, ఈసారి రెట్టింపు శాతం ఓట్లు వస్తాయని అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. రాజకీయాల్లో విమర్శలు ఉంటాయని, ప్రజల కోసం విమర్శలు ఎదుర్కోవడానికి నేను సిద్ధమని, నేను వాళ్ల కోసం, వీళ్ల కోసం పనిచేస్తాననే వాదన వదిలేసి, రాష్ట్రం కోసం పని చేస్తున్నానని, ఒక కులం కోసం కాదని, నాతో నడిచేవాళ్లంతా నా వాళ్లే అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. సినిమాల్లో సూపర్ స్టార్ హోదా నాకు నేనుగా తెచ్చుకుందే. రాజకీయాల్లో కూడా అంతే. నన్ను సీఎంను చేస్తామని బీజేపీ, టీడీపీ ఎందుకు అంటాయి? నేనే గనుక బీజేపీ అధ్యక్షుడిని అయినా, నేనే గనుక టీడీపీ అధ్యక్షుడ్ని అయినా వేరొకరిని సీఎంను చేస్తామని నేను అనను. రాజకీయాల్లో నాకు నేనుగా కష్టపడి ఆ స్థాయికి చేరాల్సిందేనని పవన్ వ్యాఖ్యానించారు.

రైతులను క్రిమినల్స్‌లా చూస్తున్నారు

ప్రభుత్వం రైతులను క్రిమినల్స్‌లా చూస్తోందని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. వ్యవసాయ పనులు ఉన్నప్పుడే ఉపాధి హామీ పనులు పెడుతున్నారని, సమయానికి కూలీలు లేకుండా చేస్తున్నారని విమర్శించారు. అకాల వర్షాలతో రైతులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం రావట్లేదని.. రైతులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. మంత్రులు సాయం చేయకపోగా అవమానకరంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రైతులకు ఎకరాకు రూ.8,100 నష్టం వాటిల్లిందని, ప్రశ్నించే రైతులపై అక్రమ కేసులు పెడుతున్నారని పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను రావడంతో కొందరు రైతుల అకౌంట్ లో డబ్బులు వేశారని, కానీ బ్యాంక్ వాళ్లు రూ.5 వేల కంటే ఎక్కువ ఇవ్వడం లేదని విమర్శించారు. అకౌంట్‌లో డబ్బు లు లేవని బ్యాంక్ వాళ్లు అంటున్నారని పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి ఒక కోత మిషన్ ఇవ్వాలని, మండలానికి ఒక ప్రొక్లెయిన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. చివరి ధాన్యం గింజ కొనే వరకు రైతులకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చా రు. తాను పార్టీ పెట్టింది ఉనికి చాటుకోవడానికి కాదని, సము న్నత వర్గాన్ని అసెంబ్లీలో అడుగుపెట్టించాలన్నదే లక్ష్యమ న్నారు. పుట్టిన వెంటనే సంపూర్ణ జ్ఞానం ఉండదని మంత్రులు తెలుసుకోవాలని పవన్‌కల్యాణ్ హెచ్చరించారు.

21 లేఅవుట్లు 50 వేల పట్టాలు

(మూడవ పేజీ తరువాయి)

పనులు చేపట్టామని అధికారులు సీఎం దృష్టికి తెచ్చా రు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన పేదల సొం తింటి కల త్వరలో సాకారం కావాలని ఆకాంక్షించారు. ఇళ్లు లేని వారికి ఉచితంగా అమరావతిలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామని నవరత్నాలు పేదలం దరికీ ఇళ్లు కింద ఉచితంగా ఇళ్లపట్టాలు ఇస్తామన్నా రు. ఇది ఇళ్లు లేని నిరుపేదల చిరకాల వాంఛ నెరవేర్చే బృహత్త కార్యక్రమంగా అభివర్ణించారు. ఇళ్ల నిర్మా ణానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలకు చెందిన సుమారు 50 వేలమంది పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ కోసం తీసుకుంటున్న చర్యలను అధికారులు వివరించారు. రాజ ధానిలో 1402.58 ఎకరాల్లో 50,004 మందికి పట్టా లకు మొత్తం 21 లే అవు ట్లు సిద్ధం చేశామని తెలిపారు. గుంటూరు జిల్లాకు చెందిన లబ్దిదారులకు 10 లే అవు ట్లలో, ఎన్టీఆర్ జిల్లాకు చెందిన లబ్దిదారులకు 11 లే అవుట్లలో ఇళ్ల స్థలాలు మంజూరు చేయాల్సిఉంద న్నారు. ఈ స్థలాల్లో మౌలికసదుపాయాలు కల్పనకు అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జంగిల్ క్లియరెన్స్, ల్యాండ్ లెవలింగ్ పనులు పూర్తయ్యాయని, దాదాపు 180 కిలోమీ టర్ల మేర అంతర్గత గ్రావెల్ రోడ్లు వేసే పనులుకూడా చేపడుతు న్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న హైకోర్టుకు అదనపు భవనం నిర్మాణం కూడా పూర్తవు తోందని 76,300 చదరపు అడుగులు విస్తీర్ణంతో ఈ భవ నం అందుబాటులోకి రానుందన్నారు. ఇందులో 14 కోర్టు హాళ్లకు అవసరమైన సదుపాయాల కల్పన చేపట్టా మన్నారు. సీఐటీఐఐఎస్ కార్యక్రమం కింద 12 అర్బన్ ప్రాంతాల్లో పనులు చేపడుతున్నామని వెల్లడించారు. అనంతరం టిడ్కో ఇళ్లపైనా సీఎం ఆరాతీశారు. టిడ్కో ఇళ్లలో ఫేజ్-1 కు సంబం ధించి 1,50,000 ఇళ్ల లో ఇప్పటికే 1.39 లక్షలు పూర్తయ్యాయని, 30 ప్రాం తాల్లో 51,564 ఇళ్లు అప్పగించామని అధికారులు తెలిపారు. జూన్ నాటికి మొత్తం ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించాలని సీఎం జగన్ ఆదేశించారు.రెండో విడత 1,12,092 ఇళ్లను సెప్టెంబరు నుంచి డిసెంబరు మధ్యకాలంలో లబ్ధిదారులకు అందించాలని నిర్దేశించారు. గుడి వాడలో 8,912 టిడ్కో ఇళ్ల పంపిణీకి సర్వం సిద్ధంచేస్తున్నామని అధి కారులు వివరించారు. జూన్ మొదటి వారంలో సీఎం చేతులమీ దుగా ప్రారంభోత్సవానికి అన్ని సిద్ధం చేస్తున్నామన్నారు. విశాఖ పట్నంలో బీచ్‌ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్య మంత్రి జగన్ స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైన ప్రత్యేక యంత్రాలను బీచ్‌లో అందు బాటులో ఉంచాలన్నారు. వీటి ద్వారా బీచ్‌లో వ్యర్థాలను తొలగించా లని, - పరిశుభ్రమైన బీచ్‌లతోనే పర్యాటక రంగం మరింత మెరుగు పడగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. విజయవాడలో కృష్ణానది వరద ముప్పు నుంచి తప్పించేందుకు నిర్మించిన రిటైనిం గ్ వాల్ ద్వా రా ఏర్పాటు కానున్న రివర్ బెడ్‌ను అందంగా తీర్చిది ద్దాలని ఆదేశిం చారు. రివర్ బెడ్‌పై వాకింగ్ ట్రాక్ సహా చేపడుతున్న వివిధ బ్యూటి ఫికేషన్ పనులను అధి కారులు సీఎంకు వివరించారు.దీన్ని నగర వాసులకు ఆహ్లాదం కలిగించేలా సుందరీకరణ పనులు చేపట్టాలని సీఎం జగన్ సూచించారు.

యువ క్రికెటర్లను ప్రోత్సహిస్తాం

- క్రీడాకారులకు నగదు బహుమతులు
- జాతీయస్థాయిలో సత్తా చాటండి
- ఏసీఏకు సంపూర్ణ సహకారం
- వైజాగ్ స్టేడియం వద్ద వైఎస్ విగ్రహావిష్కరణలో సీఎం

విశాఖపట్నం,ఆంధ్రప్రభబ్యూరో: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిభ కలిగిన యువ క్రికెటర్లకు ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తుందని, అంతర్జాతీయ క్రికెటర్లను తయారు చేయడంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌కు అన్ని విధాలుగా అండగా నిలుస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం విశాఖపట్టణం చేరుకున్న ముఖ్యమంత్రి తొలుత పోతిన మల్లయ్యపాలెంలోని డా.వైఎస్సార్ క్రికెట్‌స్టేడియంలో ఏర్పాటు చేసిన డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్టేడియం లోపల ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొని యువ క్రీడాకారులు, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు, విశాఖపట్టణం జిల్లా క్రికెట్ అసోసియేషన్ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. క్రికెట్ క్రీడా చారిత్రాత్మక విశేషాలను తెలుపుతూ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి సందర్శించారు. అనంతరం ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ సభ్యులతో గ్రూప్ ఫోటో దిగారు. ఈ సందర్భంగా ప్రపంచ కప్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించిన కె. అంజలి శర్వాణి, అండర్ -19 విభాగంలో ప్రాతినిధ్యం వహించిన శబనంకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున నగదు బహుమతి అందజేశారు. మెడల్స్‌తో సత్కరించారు. ఈ క్రమంలో అక్కడకు విచ్చేసిన సుమారు 100 మంది యువ క్రీడాకారులతో ముఖ్యమంత్రి ముచ్చటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎంతో మంది ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, భవిష్యత్తులో జాతీయ స్థాయి క్రీడాకారులు మరింత మంది తయారయ్యేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌కు అన్ని విధాలుగా సహకారం లభిస్తుందన్నారు. శక్తి సామర్థ్యాలు ఉండి ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి తగిన రోడ్ మ్యాప్ సిద్ధం చేయాలని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి గోపీనాథ్ రెడ్డికి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. అనంతరం ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ తరపున ముఖ్యమంత్రిని రాష్ట్ర ఉపాధ్యక్షులు రోహిత్ రెడ్డి, కార్యదర్శి గోపీనాథ్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ రాకేష్, సిఈఓ వెంకట శివారెడ్డి, కోశాధికారి చలం పురుషోత్తం తదితరులు దుశ్శాలువాతో సత్కరించారు. జ్ఞాపికను బహూకరించారు. స్థానిక ప్రజా ప్రతినిధులను ఆత్మీయంగా పలకరించి కుశల ప్రశ్నలు వేశారు.

అపోలో క్యాన్సర్ కేర్ సెంటర్ ప్రారంభం

విశాఖ(ఆరిలోవ): విశాఖ ఆరిలోవ హెల్త్ సిటీలో క్యాన్సర్ రోగులకు కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యాన్సర్ కేర్ సెంటర్‌ను గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. సీఎంకు అపోలో వైస్ చైర్పర్సన్ డాక్టర్.ప్రీతా రెడ్డి, ఆమె కుమారులు అనందిత్ రెడ్డి, హర్షద్ రెడ్డిలు ఆహ్వానం పలికారు. అనంతరం అపోలో కేన్సర్ సెంటర్ ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా అత్యాధునిక టెక్నాలజీ కలిగి, ఆంధ్ర ప్రదేశ్‌లో మొట్టమొదటి ట్రూబీమ్ ఎస్‌టి ఎక్స్‌రే కేన్సర్ రేడియేషన్ మెషీన్‌ను సిఎం పరిశీలించారు.కేన్సర్ రోగులకు అందిస్తున్న సేవలను అపోలో యాజమాన్యం, వైద్యులు సీఎం జగన్మోహన్ రెడ్డికి వివరించారు. ఈ సందర్భంగా అపోలో ఆసుపత్రి సేవలను సీఎం కొనియాడారు.

రైతు కన్నీరు రాష్ట్రానికి మంచిది కాదు

- రైతుల సమస్యలపై అధ్యయనం చేయాలి
- ప్రభుత్వానికి జనసేనాని సూచన

రాజమహేంద్రవరం,ప్రభన్యూస్: రాష్ట్రంలోని రైతుల సమస్యల్ని ప్రభుత్వం కూలంకుషంగా అధ్యయనం చేయాలన్నారు. చిత్తశుద్ధితో వాటిని పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి నుంచి వ్యవసాయ మంత్రి, అధికార యంత్రాంగం రైతుల విషయంలో త్రికరణ శుద్ధితో పని చేయడంలేదన్నారు. రైతుల సంక్షేమాన్ని ఈ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కారణంగానే ప్రస్తుత దుస్థితి తలెత్తిందన్నారు. రాజమండ్రిలో నూతనంగా నిర్మించిన జనసేన ప్రాంతీయ కార్యాలయాన్ని గురువారం పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. అనంతరం అక్కడే ఆయన మీడియాతో మాట్లాడారు. రైతుల్ని ఆదు కోవడం జనసేన లక్ష్యాల్లో ప్రధానమైందని ఈ సందర్భంగా పవన్ స్పష్టం చేశారు. ఆది నుంచి తాము రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్నామన్నారు. గతెన్నికల అనంతరం కాకినాడలో రైతుల కోసం సౌభాగ్య దీక్ష చేపట్టామన్నారు. రైతులకు మరింత అండగా ఉండాలన్న లక్ష్యంతోనే గోదావరి జిల్లాల ప్రధాన కేంద్రం రాజమండ్రిలో పార్టీ ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేశామన్నారు. తాను పర్యటనకొస్తే తప్ప ప్రభుత్వంలో చలనం ఉండదా అంటూ ప్రశ్నించారు.

రైతులపై దాడి చేస్తే సహించం

తమ బాధల్ని చెప్పుకునేందుకు జనసేన నాయకుల వద్దకొస్తున్న రైతులపై ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయిస్తోంది.. అకారణంగా వేధిస్తోంది. వారిపై దాడులకు కూడా అధికార పార్టీ కార్యకర్తలు పాల్పడుతున్నారు.. ఈ విధానాల్ని జనసేన ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. రైతాంగం పక్షాన నిలబడి వారికి న్యాయం జరిగేవరకు తాను పోరాటం చేస్తానన్నారు. ప్రభుత్వం ముందుగాస్పందించిసకాలంలో రైతుల్నుంచి ధాన్యం కొనుగోలు చేసుండాల్సుందన్నారు. అలాగే ముంచుకొస్తున్న అకాల వర్షాలపై ముందస్తుగా రైతుల్ని అప్రమత్తం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. కోతలు ముగిసి ధాన్యం చేతికొచ్చినా కనీసం గోనెసంచుల్ని కూడా సరఫరా చేయలేని దైన్య స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. తడిచిన ధాన్యం నుంచి మొలకలొచ్చాయి. దీన్ని సాకుగా చూపి ప్రభుత్వం కొనుగోలుకు నిరాకరిస్తోంది.. ఈ ధాన్యాన్ని రైతులు మార్కెట్లో అమ్ముకోలేరు.. ఈ పరిస్థితు ల్లో రైతులు ఎకరానికి 35వేల నుంచి 40వేల వరకు పెట్టిన పెట్టుబడిని మొత్తం కోల్పోతారు. తెచ్చిన అప్పులు తీర్చలేరు. ఏడాది పొడవునా ఎలా బ్రతకాలో వారికర్థం కావడం లేదంటూ పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

ప్రతినిమిషం.. రైతులకండగా

ఒకప్పుడు పాడిపంటల్తో పచ్చగా ఉన్న రైతులు కంటనీరెడుతున్నారు. దేశానికే అన్నం పెట్టిన గోదావరి జిల్లాల అన్నదాత నిట్టనిలువునా మునిగిపోయాడు. సకాలంలో ప్రభుత్వం నుంచి విత్తనాలందవు. ఎరువులు అందుబాటులో ఉండవు. పురుగుల మందులు నాణ్యమైనవి లభించవు. ఏ వ్యవస్థపైన ప్రభుత్వ నియంత్రణలేదు. సహకార సంఘాల్నుంచి రుణాలివ్వడంలేదు. ప్రైవేటు వ్యాపారుల్నుంచి అధిక వడ్డీపై రైతులు అప్పులు తెస్తున్నారు. పంటచేతి కొచ్చాక గిట్టుబాటు ధరల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సొస్తోంది. పండించిన ధాన్యాన్ని కొనండం టూ ప్రాధేయపడాల్సొస్తోంది. ఇంతటి అరాచకం గతంలో ఎప్పుడూ ఏ రాష్ట్రంలో లేదు. పైగా తమ సమస్యలపై నిలదీస్తున్న రైతుల్ని నిర్బంధిస్తున్నారు. పోలీస్ స్టేషన్లకు తరలిస్తున్నారు. ఇలాంటి ప్రభుత్వ విధానాలు సమసిపోయే వరకు రైతులకు అండగా జనసేన నిలుస్తుం దన్నారు.

రైతులకు పావలా వడ్డీ రుణాలు

రైతులకు పావలా వడ్డీపై ఎకరానికి రూ. 25వేల వరకు రుణంగా ఇస్తే రైతు ఎవరిపైనా ఆధారపడాల్సిన పరిస్థితుండదని అభిప్రాయపడ్డారు.పావలా వడ్డీ పథకాన్ని అందుబాటులోకి తెస్తే రైతులు ఎవరి ముందు చేతులు చాచి అప్పుల కోసం దేబిరించాల్సిన పరిస్థితి ఉండదన్నారు. తమది సంక్షేమ రాజ్యమని చెప్పుకుంటున్న జగన్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల్లో 60శాతానికి పైగా ఉన్న వ్యవసాయదారుల్ని ఆదుకుని తన నిబద్దత చూపాలన్నారు. లేనిపక్షంలో రైతులకండగా ఎంతవరకైనా వెళ్ళేందుకు జనసేన సిద్ధంగా ఉందన్నారు.

ధాన్యం కొనుగోలులో ఘోర వైఫల్యం: నాదెండ్ల

జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ చర్యల కారణంగా రైతులు వ్యవసాయం దండగ అన్న స్థితికి వచ్చారని అన్నారు. పంట నష్టం వ్యవహారంలో ప్రభుత్వం పత్రికా ప్రకటనలకే పరిమితమైంది. పవన్ కళ్యాణ్ గారు వస్తున్నారని రాత్రికి రాత్రి ఆయన వెళ్లే మార్గంలో ధాన్యం నిల్వల్ని తరలించే ప్రయత్నాలు చేశారు. రైతులు మూడేళ్లుగా ఇబ్బందులు పడుతూనే ఉన్నారు.. ప్రభుత్వ దుర్మార్గ చర్యల కారణంగా క్షేత్ర స్థాయిలో రైతు కుటుంబాలు చితికిపోయాయి.. కనీసం గోనె సంచులు సమయానికి ఇవ్వలేకపోతున్నారని ఆరోపించారు.

పార్టీ ప్రాంతీయ కార్యాలయం ప్రారంభం

రాజమండ్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ ప్రాంతీయ కార్యాలయాన్ని పవన్‌కళ్యాణ్ గురువారం ఉదయం ప్రారంభించారు. అనంతరం ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌ల్తో ఆయన సమావేశమయ్యారు. భవిష్యత్ విధివిధానాలపై వారితో చర్చించారు. రైతుల సమస్యలపై ఉద్యమానికి సంబంధించి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పిఏసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, నాయకులు కందుల దుర్గేష్, ముత్తా శశిధర్, పంతం నానాజి, పితాని బాలకృష్ణ, శెట్టి బత్తుల రాజబాబు, బత్తుల బలరామ కృష్ణ, వేగుళ్ళ లీలాకృష్ణ, మోడా గురుదత్‌ప్రసాద్, పాటంశెట్టి సూర్యచంద్ర, పోలిశెట్టి చంద్రశేఖర్, బండారు శ్రీనివాస్, అత్తి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విశాఖలో సుడిగాలి పర్యటన

- శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

విశాఖపట్నం,ఆంధ్రప్రభబ్యూరో: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం మధ్యాహ్నం విశాఖలో సుడిగాలి పర్యటన జరిపారు. గంటల వ్యవధిలోనే పలు కార్యక్రమాలకు హాజరై సందడి చేశారు. తొలుత ఏసీఏ-వీడీసీఏ క్రికెట్ స్టేడియంకు చేరుకొని అక్కడ తాజాగా ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి చేతులు మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆరిలోవలో ఉన్న అపోలో ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన క్యాన్సర్ బ్లాక్‌ను ముఖ్యమంత్రి చేతులు మీదుగా ప్రారంభించారు.

సీ హారియర్ యుద్ధ విమాన మ్యూజియం ప్రారంభోత్సవం

విశాఖలో వీఎంఆర్డీఏ అభివృద్ధి చేసిన సీ హారియర్ మ్యూజియం బీచ్‌రోడ్డులో సరికొత్త ఆకర్షణగా నిలిచింది. 32 ఏళ్ల పాటు నేవీకి సేవలందించిన సీ హారియర్ యుద్ధ విమానాన్ని సందర్శకుల కోసం ఇక్కడ ఆర్కే బీచ్‌లో ప్రత్యేక మ్యూజియంగా మార్చారు. దీనిని గురువారం సీఎం జగన్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం మ్యూజియం మొత్తం తిరిగి యుద్ధ విమాన విశేషాలు ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. రామ్‌నగర్‌లోని వీఎంఆర్డీఏ కాంప్లెక్స్, ఎంవీపీలోని ఇండోర్ స్పోర్ట్స్ ఎరీనాను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం ఎండాడలోని కాపు భవనం, భీమిలిలోని ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు సిఎం శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాలు పూర్తి చేసుకొని పాయకరావుపేట శాసనసభ్యులు గొల్లబాబూరావు కుమారుడు వివాహానికి హాజరై నూతన వదూవరులను ముఖ్యమంత్రి ఆశీర్వదించారు. అనంతరం విశాఖ విమానాశ్రయానికి చేరుకొని రాత్రి 7.10 గంటలకు గన్నవరం బయలుదేరి వెళ్లారు. ముఖ్యమంత్రితో పాటు ఉపముఖ్యమంత్రులు, మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, జిల్లాకలెక్టర్ మల్లిఖార్జున, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఎస్టీ కమిషన్ వార్షిక నివేదిక ఆవిష్కరణ

అమరావతి,ఆంధ్రప్రభ: రాష్ట్ర ఎస్టీ కమిషన్ వార్షిక నివేదికను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఆవిష్కరించారు. గురువారం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కుంభా రవిబాబు, కమిషన్ సభ్యులు వడిత్యా సోమ శంకర్ నాయక్, ఎం విశ్వేశ్వరరాజు, కొర్ర రాము, చిచ్చడి మురళీ, గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ మురళీ, ఎస్టీ కమిషన్ సెక్రటరీ డాక్టర్ గంగాధర్ తదితర ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసి వార్షిక నివేదికను సమర్పించారు. కమిషన్‌కు సంబంధించిన పూర్తి సమాచారంతో కూడిన బ్రోచర్‌ను, ఎస్టీ కమిషన్‌కు సంబంధించిన ఏపీ ఎస్టీసీ.ఇన్ వెబ్‌సైట్‌ను, ఏపీ ఎస్టీ కమిషన్ యాప్‌ను కూడా ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. గిరిజనుల అభ్యున్నతి మరియు వారి సమస్యల పరిష్కారం కోసం దేశంలో తొలిసారిగా ఏపీ ఎస్టీ కమిషన్ యాప్‌ను రూపొందించిందని రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల కమిషన్ స్పష్టం చేసింది.

ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దు

- సంతృప్తి స్థాయిలో వైద్య సేవలు అందించండి
- ఎయిమ్స్ తరహా వైద్య సేవల పరిశీలన
- వైద్య, ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి.కృష్ణబాబు

అమరావతి,ఆంధ్రప్రభ: ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలన్నా, చెడ్డపేరు రావాలన్నా ప్రభుత్వ వైద్యసిబ్బం ది చేతుల్లోనే ఉంటుది, కొంత మంది చేసే తప్పు వ్యవస్థలో అందరి మీద ప్రభావం చూపిస్తుందని వైద్య, ఆరోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి.కృష్ణబాబు అన్నారు. రాష్ట్రవ్యా ప్తంగా ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలలు, ప్రభుత్వ టీచింగ్ ఆస్పత్రుల పరిపాలనా విభాగానికి చెందిన అధికారులకు విజ యవాడలోని ఓ హోటల్ లో నిర్వహించిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా గురువారం ముగింపు కార్య క్రమానికి ఎం.టి.కృష్ణబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది జీతభత్యాల కోసం ప్రభుత్వం ప్రతి నెలా దాదాపు రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. అందుకు తగినట్లు పనిచేస్తే ఆశించిన మేర ఫలితాలు సాధించవచ్చన్నారు.. రోగులతో ఆస్పత్రిలో ప్రతి సెక్షన్ సిబ్బంది ఎలా మసులుకుంటున్నారో అన్నది కూడా చాలా ముఖ్యమన్నారు. ప్రస్తుతానికి చాలా ప్రభుత్వాస్పత్రుల్లో మధ్యాహ్నం 12 గంటల వరకు ఓపీ రా స్తున్నారని దానిని మధ్యాహ్నం 2 గంటల వరకు పొడిగించాలన్నారు. అలాగే వైద్యులు కూడా సాయంత్రం 4 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సిజిహెచ్ ఎస్ నిర్ణయించిన రుసుములు వసూలు చేస్తూ మంగళగిరిలోని ఎయిమ్స్‌లో చక్కటి సేవల్ని అందిస్తున్నారన్నారు. మనం ఏమీ వసూలు చేయకుండా ఉచితంగా అన్ని సేవల్నీ అం దిస్తున్నా ఆశించిన మేర ఫలితాలు రావడం లేదని అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఎయిమ్స్ తరహా సేవల్ని మనదగ్గర కూడా తీసుకొచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు.

కమీషన్ల కక్కుర్తికి పోలవరం బలి

- టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

అమరావతి,ఆంధ్రప్రభ: వైసీపీ కమీషన్ల కక్కుర్తికి పోలవరం బలి అవుతోందని టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. వడ్డేంచేవాడు మన వాడై నప్పుడు ఏ బంతిలో కూర్చున్నా పర్వాలేదనే విధంగా ప్రభుత్వ, కాంట్రాక్ట్ సంస్థల తీరు వుందని దుయ్యబట్టారు. గురువారం మీడియా కు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ నాలుగేళ్ల లో ఏళ్లలో కనీసం 4 శాతం పనులు కూడా పూర్తి చేయని మెఘా కంపెనీకే తిరిగి పోలవరంలో డయాఫ్రం వాల్ పనులు కట్టబెట్టడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. రివర్స్ టెండరింగ్ పేరుతో మెఘా కంపెనీకి ప్రజాధనాన్ని ధారాదత్తం చేస్తున్నారని, పాలకుల చేతగానితనంతో, నిర్లక్ష్యవైఖరితో దెబ్బతిన్న డయాఫ్రం వాల్ పనులకు నామమాత్రంగా టెండర్లు పిలిచి నిబంధనలకు ఉల్లంఘించారని ఆరోపించారు.

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి @SCRailwayIndia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల యొక్క వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ఇ-టెండరు ప్రకటన నెం.: 09-2023 తేదీ: 09.05.2023

PUB/0483

భారత రాష్ట్రపతి తరపున మరియు కొరకు సీనియర్ డివిజనల్ ఇంజనీర్/ కోఆర్డినేషన్/ గుంతకల్ వారు దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

ముగింపు తేదీ & సమయం : 05.06.2023న 15.00 గం.లకు.

క్ర.సం.1. **టెండరు నెం.:** ఇఎన్‌జిజి-జిటిఎల్-వెస్ట్-1386, **పని వివరణ: ఎస్‌డబ్ల్యు-I:** జివై-డిఎంఎం సెక్షన్: ఎడిఇఎన్/ఎటిపి సబ్ డివిజన్ యొక్క ఎస్ఎస్ఇ/పనులు/డిఎంఎం పరిధిలో బ్రిడ్జిలకు మరమ్మతులు మరియు బ్రిడ్జ్ రక్షణ పనులు. **ఎస్‌డబ్ల్యు-II:** డిఎంఎం- పివికె సెక్షన్: తనకల్లు మరియు ములకచెరువు స్టేషన్ల మధ్య కి.మీ.95/9-96/4 (ఎస్ఎల్) వద్ద ఫ్లడ్స్/బ్రిచెస్ కారణంగా దెబ్బతిన్న ట్రాక్-బ్యాంక్ యొక్క స్లోప్ ప్రొటెక్షన్‌కు మరమ్మతులు. **ప్రకటిత విలువ(రూ.):** 1,68,12,916.70 పైసలు. **బయానాసొమ్ము ధరావతు రూ.:** 2,34,100.00 పైసలు

బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కొరకు http://ireps.gov.in లాగిన్ కండి.

ఏవేని సవరణలు ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును.

నెం.జి/డబ్ల్యు.496/టిసి/ఇ-ప్రకటన-09-2023, తేది:09.05.2023.

డివిజనల్ రైల్వే మేనేజర్/పనులు, గుంతకల్
A0682

తదుపరి టెండరు షరతులు/వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు దయచేసి వెబ్‌సైట్ http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి.

ఆంధ్రా సిమెంట్స్ లిమిటెడ్
(సాగర్ సిమెంట్స్ లిమిటెడ్ యొక్క అనుబంధ సంస్థ)
CIN: L26942AP1936PLC002379
నమోదిత కార్యాలయం: దుర్గా సిమెంట్ వర్క్స్, శ్రీ దుర్గాపురం, దాచేపల్లి-522414, పల్నాడు జిల్లా, (ఆం.ప్ర)
టెలిఫోన్: +91-8649-257440 ఫ్యాక్స్: +91-8649-257428
ఇ-మెయిల్ ఐడి: investorcell@andhracements.com, వెబ్‌సైట్: www.andhracements.com

ప్రకటన

ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా డాక్యుమెంట్లు అందజేయుట

అందులో చేయబడిన నియమావళితో చదువుకొనే కంపెనీల చట్టం 2013 మరియు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్లు మరియు డిస్‌క్లోజర్ అవశ్యకతలు) రెగ్యులేషన్స్ 2015 యొక్క నిబంధనలను అనుసరించి కంపెనీలు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా తన సభ్యులకు వివిధ నోటీసులు / డాక్యుమెంట్ల అందజేయుటకు అనుమతించబడినవని ఇందుమూలముగా తెలియజేయబడుచున్నది.

తదుపరి, కోవిడ్-19 కారణంగా ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంసిఏ) తన సర్క్యులర్ల నెం.లు 14/2020, తేదీ: 8 ఏప్రిల్, 2020, 17/2020, తేదీ: 13.04.2020, 20/2020, తేదీ: 05.05.2020, 28/2020, తేదీ: 17.08.2020, 02/2021, తేదీ: 13.01.2021, 19/2021 తేదీ: 08.12.2021, 21/2021 తేదీ: 14.12.2021, 02/2022 తేదీ: 05.05.2022 మరియు 10/2022 తేదీ: 28.12.2022 ప్రకారం క్యాలెండర్ సంవత్సరం 2023 కాలంలో వీడియో కాన్ఫరెన్సింగ్ ("విసి") లేదా ఇతర ఆడియో విజువల్ పద్ధతులు ("ఓఏవిఎం") ద్వారా వార్షిక సర్వసభ్య సమావేశాలు (ఎజిఎం) నిర్వర్తించుటకు కంపెనీలకు అనుమతించబడినది మరియు ఆర్థిక నివేదికలు (బోర్డు యొక్క నివేదిక, ఆడిటర్ల యొక్క నివేదిక లేదా దానితో జతపరచవలసి ఉన్న ఇతర డాక్యుమెంట్లుతో సహా) మరియు కంపెనీ లేదా డిపాజిటరీ పార్టిసిపెంట్ / డిపాజిటరీలతో నమోదు కాబడిన ఇ-మెయిల్స్ ద్వారా మాత్రమే సభ్యులకు సాధారణ సమావేశాల యొక్క నోటీసులు పంపబడినవి. తదుపరి ఎస్ఇబిఐ సర్క్యులర్ నెం. ఎస్ఇబిఐ/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎండి/1/సిఐఆర్/పి/2020/79, తేదీ: 12 మే, 2020, ఎస్ఇబిఐ/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎండి2/సిఐఆర్/పి/2021/11, తేదీ: 15 జనవరి, 2021 మరియు ఎస్ఇబిఐ/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎండి2/సిఐఆర్/పి/2022/62, తేదీ: 13 మే, 2022 ప్రకారం సభ్యులకు వార్షిక నివేదికల యొక్క హార్డ్ కాపీలు ఇచ్చుట నుండి కూడా మినహాయింపు ఇవ్వబడినది.

తదనుగుణంగా కంపెనీల చట్టం 2013 క్రింద, సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్లు మరియు డిస్‌క్లోజర్ అవశ్యకతలు) రెగ్యులేషన్స్ 2015 మరియు దీనికి సంబంధించి సంబంధిత నియమావళి మరియు వర్తించే సర్క్యులర్లలో నిర్దేశించిన విధానంలో వారిచే తెలియపరచబడిన విధంగా హోదాగల ఇ-మెయిల్ చిరునామాల వద్ద ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా సభ్యులకు వర్తించే విధముగా సాధారణ సమావేశ నోటీసులు (ఎజిఎంతో సహా) ఆర్థిక నివేదికలు, డైరెక్టర్ల యొక్క నివేదిక, ఆడిటర్ల యొక్క నివేదిక, పోస్టల్ బ్యాలెట్ పేపర్లు మరియు ఇతర సమాచారాల వంటి నోటీసులు మరియు డాక్యుమెంట్లు అన్నీ కంపెనీచే పంపబడుచున్నవి.

కంపెనీ యొక్క 84వ వార్షిక సర్వసభ్య సమావేశం వీడియో కాన్ఫరెన్స్ ("విసి") లేదా ఇతర ఆడియో విజువల్ పద్ధతులు ("ఓఏవిఎం") ద్వారా సోమవారం, 5 జూన్, 2023న మ.3.00గం.లకు జరుగును. 2022-23 కొరకు వార్షిక నివేదిక మరియు నోటీసు కంపెనీ వెబ్‌సైట్ www.andhracements.com వద్ద లభించగలదని సభ్యులు దయచేసి గమనించగలరు.

పై వాటి దృష్ట్యా సభ్యులు దిగువ తెలిపిన విధానంలో వారి ఇ-మెయిల్ చిరునామాలు, మొబైల్ నెం.లు లేదా వాటిలో ఏవేని మార్పులు ఉంటే మరియు పాన్ నెంబరు నమోదు చేసుకొనవలసినదిగా కోరడమైనది.

భౌతిక రూపంలో వాటాలు కలిగియున్న సభ్యులు: మీ ఫోలియో నెంబరు మరియు ఇ-మెయిల్ ఐడి / మొబైల్ నెం. / పాన్ (స్వయం ధృవీకృత ప్రతి) పేర్కొంటూ సంతకం చేసిన అభ్యర్థన లేఖ నమోదు కాబడవలసి ఉన్న (సంతకం చేసిన అభ్యర్థన లేఖ యొక్క స్కాన్ చేసిన ప్రతి) లను కంపెనీ యొక్క ఇ-మెయిల్ ఐడి investorcell@andhracements.com మరియు / లేదా కంపెనీ యొక్క రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్‌ఫర్ ఏజెంట్లు మెస్సర్స్ సిఐఎల్ సెక్యూరిటీస్ లిమిటెడ్ ఇ-మెయిల్ ఐడి: rta@cilsecurities.com వారికి పంపగలరు.

డిమాట్ హోల్డింగ్‌తో సభ్యులు: సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ (డిపిలు) ద్వారా నమోదు చేసుకోవలెను / అప్‌డేట్ చేసుకోవలెను (డిపిలచే ఏదేని అటువంటి అప్‌డేషన్ ప్రభావితమైన కంపెనీ తదుపరి రికార్డులలో ఆటోమేటిక్‌గా ప్రతిబింబిస్తుంది).

ఆంధ్రా సిమెంట్స్ లిమిటెడ్ కొరకు
సం/- జి.తిరుపతి రావు
కంపెనీ సెక్రటరీ
మెంబర్‌షిప్ నెం. ఎఫ్2818

ప్రదేశం : హైదరాబాద్
తేది : 11 మే, 2023